# ఆశయం

-గొర్రెపాటి శ్రీను

"చైతన్య ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడట... అతడిని శ్రీనివాస నర్సింగ్‌హోంలో చేర్చారట" సింధుజ చెబుతున్న మాటలు విని "నిజమా?" అంటూ ఆశ్చర్యపోతూ హడావుడిగా హాస్పిటల్‌కు బయలుదేరింది శిరీష స్నేహితురాళ్లతో కలసి.

హాస్పిటల్ బయట గుంపుగా ఉన్నారు జనం. చైతన్య తల్లిదండ్రులు శోక సంద్రంలో మునిగి ఉన్నారు. తెలిసినవాళ్లు వాళ్లకి ధైర్యం చెబుతుంటే ఐసియులోకి వెళ్లాడు డాక్టర్ అజయ్. ఊపిరి భారంగా పీలుస్తున్న చైతన్య చేయి అందుకుని నాడిని పరీక్షించాడు. చైతన్య ఇంటర్ సెకండ్ ఇయర్ స్టూడెంట్. వివేకానంద జూనియర్ కాలేజీ విద్యార్థి. ఓ అరగంట తరువాత ఐసియు నుంచి బయటకు వచ్చిన డాక్టర్ అజయ్, చైతన్య తల్లిదండ్రుల దగ్గరకు వచ్చాడు.

"నొ హీ ఈజ్ ఆల్‌రైట్. మీరు పది నిముషాలు ఆలస్యంగా వచ్చినట్లయితే పరిస్థితి సీరియస్‌గా ఉండేది. మీరు ఆలస్యం చేయకుండా చైతన్యని హాస్పిటల్‌కు తీసుకురావడంవల్ల అతడు త్రాగిన విషాన్ని పూర్తిగా వామిటింగ్ చేయించగలిగాము. ఓ గంటసేపు తరువాత మీరు లోపలకు వెళ్లవచ్చు. అతడు చాలా నీరసంగా ఉన్నాడు. ఈ రోజు హాస్పిటల్‌లో ఉండి రేపు మీరు చైతన్యని తీసుకుని ఇంటికి వెళ్లవచ్చు" చెప్పాడు.

"థాంక్యూ డాక్టర్... థాంక్యూ వెరీమచ్. మా చైతన్యని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడారు. మీరు చేసిన మేలు మేము జన్మలో మర్చిపోలేము" అంటూ చైతన్య తండ్రి నారాయణ కళ్లు తుడుచుకుంటూ డాక్టర్ అజయ్ చేతులు పట్టుకుని కృతజ్ఞతగా చెప్పాడు.

★★★

భారంగా కళ్లు తెరిచిన చైతన్య తల్లిదండ్రుల వైపు చూసాడు.

తల్లి అతడిని హృదయానికి హత్తుకుంటూ తల ఒళ్లో పెట్టుకుని "చైతన్యా" అంటూ ఆప్యాయంగా పిలిచింది.

చుట్టూ నిల్చున్న స్నేహితులవైపు చూసాడు. అతని చూపులు శిరీషపై నిలిచిపోయాయి. కళ్లల్లో నిలిచిన నీటి బిందువులను తుడుచుకుంటూ అతడి కళ్లల్లోకి సూటిగా చూసింది శిరీష.

'శిరీష... ఐ లవ్ యూ' హృదయంలో ధ్వనించిన శబ్దం కళ్లల్లో మెరిసింది.

అతడి కళ్లల్లో మెదిలిన భావం ఆమె హృదయాన్ని కదిలించిందేమో... మౌనంగా అక్కడి నుంచి కదిలి వెళ్లిపోయింది.

★★★

శనివారం సూర్యోదయ సమయం.

సూర్యుడు తూర్పుకొండల మాటు నుండి పైకి వస్తున్నాడు. పక్షుల కిలకిలారావాల శబ్దంతో చైతన్యకి మెలకువ వచ్చింది.

డాబాపై పడుకున్న అతను బద్ధకంగా ఒళ్లు విరుస్తూ చుట్టూ చూసాడు. వచ్చగా మెరుస్తున్న ప్రకృతి అతడికి అందంగా, అద్భుతంగా కనిపిస్తోంది.

వేణుగోపాలస్వామి ఆలయంలో గుడిగంటలు మ్రోగాయి అతడి శుభాన్ని సూచిస్తున్నట్లుగా. తన కోసం ఎదురుచూస్తూ సోఫాలో కూర్చునివున్న తల్లిదండ్రుల కాళ్లకి నమస్కరించాడు.

"విష్ యూ హ్యాపీ బర్త్‌డే చైతన్య" అంటూ కొడుకు తలపై ప్రేమగా నిమరుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు చైతన్య తల్లిదండ్రులు.

"అమ్మా! అక్క ఏం చేస్తోంది?" అంటూ తల్లిని ప్రశ్నించాడు చైతన్య.

"పెరట్లో ఉందిరా. పూలు కోస్తోంది" అంటూ సమాధానమిచ్చింది అన్నపూర్ణ.

"విష్ యూ హ్యాపీ బర్త్‌డేరా చైతన్య. నువ్వు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బెస్టాఫ్ లక్ మైడియర్ చైతన్య" అంటూ చిరునవ్వుతో తమ్ముడికి బర్త్‌డే విషెస్ చెప్పి తన పాకెట్ మనీతో కొన్న గోల్డ్‌కోటెడ్ రిస్ట్‌వాచ్ అతడికి ప్రజెంట్ చేసింది.

"థాంక్యూ అక్కా!" వాచ్‌ని అపురూపంగా చూసుకుని కృతజ్ఞతగా అక్కవైపు చూస్తూ అన్నాడు.

క్లాస్‌లో ఫ్రెండ్స్ అందరూ పార్టీ అడుగుతుంటే అందరికీ స్వీట్స్ పంచాడు.

లంచ్ అవర్‌లో అందరూ లంచ్‌కి వెళ్లిపోయారు. తను ఒక్కడే క్లాస్‌లో కూర్చుని ఉండిపోయాడు.

తన బ్యాగ్ ఓపెన్ చేసాడు. అందులోని లెటర్ తీసి మళ్లీ మళ్లీ చదివాడు. ఆ లెటర్‌ని అతడు అప్పటికే లెక్కలేనన్నిసార్లు చదివాడు.

"**డియర్ చైతన్య!**

విష్ యూ హ్యాపీ బర్త్‌డే. నువ్వు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ బర్త్‌డే రోజు నువ్వు ఎంతో సంతోషంగా ఉండాలని నీకు లెటర్ రాస్తున్నాను. గతనెలలో నేను నీకు ఓ మాటిచ్చాను గుర్తుందికదూ! అదే... నేను నిన్ను వేణుగోపాలస్వామి ఆలయంలో కలుస్తానని. సాయంత్రం ఆరుగంటలకు గుడికి వస్తాను. నువ్వు తప్పకుండా వస్తావుకదూ!

**శిరీష**"

★★★

సాయంత్రం ఆరుగంటల సమయం. ఈ రోజు కోసమే అతడు గత నెలరోజుల నుండి ఎదురు చూస్తున్నది.

నిరీక్షణలో ఎంత ఆనందం ఉంది? ఈ రోజు తను శిరీషతో మాట్లాడబోతున్నాడు. ఆ ఆలోచన అతడికి ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంటే, నీట్‌గా టక్ చేసుకుని బర్త్‌డే కొత్త డ్రెస్‌లో గుడికి వెళ్లాడు. తన ప్రేమ సక్సెస్ కావాలని వేణుగోపాలస్వామిని వేడుకున్నాడు.

దూరంగా నడుచుకుంటూ వస్తున్న శిరీషను చూడగానే ఆనందంతో అతడి హృదయం కళ్యాణి రాగం ఆలపించింది.

అందమైన ఆమె రూపాన్ని అతి సమీపంగా చూడడంతో అతడి గుండె వేగం పెరిగింది.

"సిరి" గొంతు నిండా ప్రేమ నింపుకుని ఆప్యాయంగా పిలిచాడు. అతని పక్కనే కూర్చుంది శిరీష.

"ప్రసాదం తీసుకో" అంటూ అతడి చేతిలో ప్రసాదం వుంచింది.

"నువ్వు ఇలా రావడం నాకు ఎంత సంతోషంగా ఉందో తెలుసా? ఈ ఆనందాన్ని వర్ణించడానికి మాటలు చాలవు"

ఆమె కళ్లెత్తి అతనివైపు చూసింది. అతడి కళ్ల నిండా ఆమె రూపమే కదలాడుతోంది.

"ఐయాం సో లక్కీ" అన్నాడు చైతన్య ఆమెకి కాస్త దగ్గరగా జరుగుతూ.

"సెకండ్ ఇయర్ ఎగ్జామ్స్‌కి ఎలా ప్రిపేర్ అవుతున్నావు?" ప్రశ్నించింది శిరీష.

"ఇంకా రెండునెలల టైముంది కదా? అప్పుడే ఎగ్జామ్స్ గురించి దిగులు పడడం దేనికి?" ప్రశ్నించాడు.

"నేనో మాట అడుగుతాను"

"అడుగు శిరీష. నువ్వంటే నాకిష్టం. నీ ప్రేమ నాకు కావాలి. నీవు లేని జీవితాన్ని నేను ఊహించలేను. నీ స్నేహం, నీ ప్రేమకోసం నేను ఏదైనా చేస్తాను" ఎమోషనల్‌గా చెప్పాడు.

"తీరా నేను అడిగాక నువ్వు ఫీల్ అవకూడదు"

అలాగే అన్నట్లు తలూపాడు.


"గత నెలలో నువ్వు చేసిన పనేం బాగాలేదు. ఆత్మహత్యాయత్నం చేసుకోవడం పిరికివాళ్ల లక్షణం. నువ్వు చేసిన పని నాకేం నచ్చలేదు" శిరీష మాటలకు అడ్డువచ్చాడు చైతన్య.

"అదికాదు శిరీష. ట్రై టు అండర్‌స్టాండ్‌మీ. నేను సంవత్సరం నుండి నిన్ను ప్రేమిస్తున్నాను. నువ్వేమో అస్సలు నన్ను పట్టించుకోవడంలేదు. నువ్వు నా ప్రేమని అంగీకరిస్తావేమోనని సంవత్సరం నుండి ఎదురు చూస్తున్నాను. నీ నుండి ఎలాంటి రెస్పాన్స్‌లేదు. నువ్వు నమ్మినా నమ్మకపోయినా నీకో నిజం చెప్పాలి. నిన్ను చూసిన తొలి చూపులోనే నువ్వు నాకు నచ్చావు. ఆ రోజునుండి నా ఆలోచనలు నీ చుట్టే పరిభ్రమిస్తున్నాయి. కాలేజీ ఆవరణలో నువ్వు తిరస్కారంగా చూసిన చూపులు నన్నెంతో కలచివేసాయి. ఆ బాధ తట్టుకోలేకపోయాను. అందుకే..."

ఇంకేం మాట్లాడలేక తెలియక మౌనంగా ఉండిపోయాడు.

"నా గురించి ఏం తెలుసని నన్ను ప్రేమిస్తున్నావు?"

"అందమైన నీ రూపం, అంతకంటే మంచిదైన నీ మనస్సు. నలుగురితో నువ్వు స్నేహంగా మస




లుకునే విధానం. మంచికి మారుపేరు అయిన మా బోటనీ లెక్చరర్‌గారి అమ్మాయివి నువ్వు. ఇన్ని బెస్ట్ క్వాలిఫికేషన్స్ ఉన్న నిన్ను నేను ప్రేమించడం విశేషమేమీకాదు. అదే నువ్వు నన్ను ప్రేమిస్తే గొప్ప విశేషం అవుతుంది. అదే నేను నీ నుండి ఆశించేది, కోరుకునేది. ఎన్నో రోజులుగా నేనీ రోజు కోసమే ఎదురు చూస్తున్నాను. ఒకసారి ఒకరిని ప్రేమించడం అంటూ ప్రారంభించాక తనుచేసే ప్రతి చర్య, మాట్లాడే ప్రతి మాట నచ్చుతుంది. అదే ప్రేమకున్న గొప్పతనం. ప్రేమ మనిషి జీవితానికి ఆక్సిజన్ లాంటిది.''

"చైతన్యా! ఈ వయస్సులో కలిగేది ప్రేమ కాదు, ఆకర్షణ. ఆ ఆకర్షణనే నువ్వు ప్రేమగా నమ్మి విలువైన కాలాన్ని, అంతకంటే విలువైన జీవితాన్ని వృధాగా గడిపేస్తున్నావు. నేను మన కాలేజీలో చేరిన రోజు నువ్వు తెలివిగల స్టూడెంట్‌వి. ఈమధ్య చాలాకాలంగా నువ్వు నా ఆలోచనల్లో పడి సరిగ్గా చదవడంలేదు. చదువును నిర్లక్ష్యం చేస్తున్నావు. పరీక్షలు దగ్గర పడ్తున్నాయి. బాగా చదువు.


## పిల్లి చేసిన మేలు

రోలాండ్ రియాక్స్ అనే 76 ఏళ్ళతను ఇంట్లో ఒంటరిగా టీవీముందు నిద్రకొరిగాడు. పక్కనే కునుకు తీస్తున్న పెంపుడుపిల్లి ఒక్కసారిగా ఎగిరి తన గుండెల మీద కెక్కేసరికి అతను ఉలిక్కిపడి లేచాడు. అప్పుడతనికి



తెల్సింది-ఎక్కడో నిప్పు రాజుకుని ఇల్లంటుకుందని! ఫోనందుకున్న ఫైర్ సర్వీసు వారొచ్చి అతన్ని కాపాడారు.

-విమల




నీ తల్లిదండ్రులు నీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాళ్ల ఆలోచలనీ, కలలని నిజం చేయాలంటే నీవు బాగా చదవాలి. మీరు అందరూ అనుకుంటున్నట్లుగా నేను బోటనీ లెక్చరర్‌గారి కన్నకూతురిని కాను. పెంపుడు కూతురిని. నా పన్నెండవ ఏట క్యాన్సర్ వ్యాధితో అమ్మ చనిపోయింది. మేము పేదవాళ్లం. అమ్మకి సరైన వైద్యం సకాలంలో అందక చనిపోయింది. అమ్మ మరణం నాన్నను కృంగదీసింది. అమ్మ చనిపోయిన సంవత్సరానికే నాన్న కూడా నాకు దూరమయ్యాడు.

అమ్మానాన్నలకు దూరమైన నన్ను చుట్టాలెవ్వరూ దగ్గరకు తీయలేదు. బాలికల సంక్షేమ హాస్టల్‌లో ఉండి చదువుకున్నాను. మీకు తెలుసుకదా నేను టెన్త్‌లో స్టేట్ సెకండ్ ర్యాంకర్‌నని. నా తెలివితేటలను గుర్తించిన మన బోటనీ లెక్చరర్‌గారు నన్ను దగ్గరకు తీసి సొంత బిడ్డలా ఆదరిస్తున్నారు. గత సంవత్సరమే ఆయనకు ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ అయింది.

నిన్ను, నీ ప్రేమని అంగీకరించి నీతోపాటు పార్కుల వెంట, సినిమాలకు రమ్మంటావా? నాకు ఆశ్రయమిచ్చి ఈ సమాజంలో గుర్తింపునిచ్చి స్వంత బిడ్డలా ఆదరిస్తున్న పుణ్య దంపతులకు చెడ్డపేరు తెమ్మంటావా? అలా చేయడం నాకు ఇష్టంలేదు. అందుకే ఇంతకాలం నీకు దూరంగా ఉండిపోయాను. ప్లీజ్... నన్ను ప్రేమిస్తున్నానని చెప్పి నన్ను అల్లరి చేయవద్దు. నన్ను ప్రశాంతంగా వుండనివ్వు. నువ్వు ఆత్మహత్యాయత్నం చేసుకున్న రోజు నుండి నేను మానసికంగా ఎంత కృంగిపోయానో నీకు తెలియదు. ఇక ముందెప్పుడూ అలాంటి ప్రయత్నం చేయవద్దు. అలాగని నాకు మాట ఇవ్వు''

అతడు మాటలు మర్చిపోయి ఆమెకేసి చూస్తూ "అలాగే'' అన్నాడు.

"నా స్వప్నం, నా ధ్యేయం, ఆశయం ఒక్కటే. నేను నిర్దేశించుకున్న ఆశయం కోసమే నా ఈ జీవన పోరాటం. హాస్టల్ లైఫ్‌లో ఎన్నో అవమానాలు, ఛీదరింపులు ఎదుర్కొన్నాను. తల్లిదండ్రులు దూరమైన నాకు తోటి విద్యార్థులు సానుభూతి చూపించాల్సిందిపోయి అనాధనని నన్ను హేళన చేసారు. అటువంటి ఎన్నో విపత్కర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని పట్టుదలగా చదివాను.

నేను బాగా చదివి ఎంసెట్‌లో మంచి ర్యాంక్ సాధించాలి. మెడిసిన్ చదివి ఎందరో నిరుపేదలైన, నిర్భాగ్యులైన రోగులకి నేను వైద్య సేవలు చేయాలి. నా తల్లిలా ఇక ముందెన్నడూ ఎవ్వరూ క్యాన్సర్‌తో మరణించకూడదు. నాలా అనాధలా ఈ సమాజంలో తయారవకూడదు'' చెప్పింది శిరీష.

కొద్దిక్షణాలు ఇద్దరి మధ్యా నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అన్నాడు చైతన్య.

"నేనెంత తప్పు చేసానో నాకర్థమయింది. ఐయాం వెరీసారీ. నేను ఆత్మహత్యాయత్నం చేసుకోవడం ఎంత తప్పో, ప్రేమించమంటూ నీ వెంట పడి నిన్ను మానసికంగా బాధపెట్టడం నేను చేసిన అంతకంటే పెద్ద తప్పు. నీ గురించి పూర్తిగా తెలుసుకోకుండా ప్రేమ పేరుతో నిన్ను వేధించాను. ఇక ముందెప్పుడూ నువ్వు బాధపడేలా ప్రవర్తించను. ఇకనుండి నా ప్రవర్తనలో మార్పు తెచ్చుకుంటాను. నేనూ నీలాగే బాగా చదివి ఎంసెట్‌లో మంచి ర్యాంక్ సాధించి మెడిసిన్ చదువుతాను. నీ లక్ష్యంలో నేనూ పాలుపంచుకుంటాను. ఈ సమాజానికి డాక్టర్‌గా నువ్వు చేయబోయే సేవలో నేనూ నీకు తోడుగా ఉంటాను''

"థాంక్యూ చైతన్యా! ఇప్పుడు నాకెంతో సంతోషంగా ఉంది. ఈ మార్పే నేను నీలో ఆశించింది'' అంది శిరీష.

ఇద్దరూ లేచారు తేలికపడిన హృదయాలతో.

"ఆ రోజు కూడా నాపై ప్రేమ నీలో ఇలాగే వుంటే నీతో కలసి జీవితాన్ని పంచుకోవడానికి నాకు ఎలాంటి అభ్యంతరంలేదు'' గుళ్లోంచి బయటకు వస్తుంటే చెప్పింది శిరీష.

★